జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి: 3 - సంచిక: 357 | హైదరాబాద్ | 20 ఆగస్టు 2025 | బుధవారం | 4 పేజీలు


## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

- పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ - గాంధీ భవన్‌లో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సమావేశం..



(నిజామాబాద్, ఇదీ సంగతి)

ఆర్మూర్ నియోజక వర్గంలో స్థానిక సంస్థల అన్ని సీట్లు గెలవాలని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. ఆయన బుధ వారం గాంధీ భవన్‌లో ఆర్మూర్ నియోజకవర్గ నాయకుల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా కష్టపడి పని చేసి సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసీ, జిల్లా పరిషత్, మండల పరిషత్ లు అన్ని కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా పకడ్బందీగా ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు. ఆర్మూర్ నియోజక వర్గాన్ని నా స్వంత నియోజకవర్గంగా చూసుకుంటా. కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి సమస్యలు వచ్చినా కలిసికట్టుగా పని చేసుకొని పరిష్కరించుకుందామని , ఏవైనా సమస్యలు ఉంటే ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళితే నేనే,వినయ్ వెంట ఉండి పని చేసి పెడతామని మహేష్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ పట్టణ,మండల మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## ఏటీఎం.. లూటీ ఛేదించేనా..?

(జగదీష్ టేక్మాల్, ఇదీ సంగతి)

- మహారాష్ట్ర ముఠాపై పోలీసులు అనుమానాలు - రంగంలోకి దిగిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ఏటీఎంను గుర్తు తెలియని దుండగులు చోరీ యత్నానికి పాల్పడ్డారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సినిమా రేంజ్‌లో చేజింగ్ చేసిన దుండగులు వారి వెంట తీసుకు వచ్చిన వాహనం వదిలేసి పరారయ్యారు. దీంతో స్వయంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య రంగంలోకి దిగి లూటీ యత్నం చేసిన స్థలానికి చేసుకొని వివరాలపై ఆరా తీశారు.దీంతో పలు గ్రూపులుగా అధికారులను విడదీసి దుండగుల కోసం ఆరా తీస్తున్నారు. ఈ మేరకు ఏటీఎం చోరియత్నం చేసిన దుండగులు అంతకు ముందు రోజు మహారాష్ట్ర లో ఓ కారు ను చోరి చేసి అదే కారులో జిల్లాకు వచ్చారు. మహారాష్ట్ర నుంచి నేరుగా దొంగలించిన వాహనంలో ఆర్మూర్ లోని ఓ ఏటీఎం కు వెళ్ళారు.అక్కడ చోరి చేయడానికి ముందుగా ఓ స్ప్రే ను వాడి చోరి కి పాల్పడే లోపే స్థానికులను గమనించి అక్కడి నుంచి పరారయ్యారు. ఆర్మూర్ లో వీలు కాకపోవడంతో నగరంలోని చంద్రశేఖర్ కాలనీలోని ఏటీఎంలో లూటీ యత్నం చేశారు. లూటీ చేసే సమయంలో పోలీసులు రాకను గమనించిన దొంగలు హుటాహుటి ఏటియం నుంచి బయటికి వచ్చి మారుతి ఓమిని వ్యాన్లో కొత్త కలెక్టరేట్ వైపు పారిపోయారు. ఎస్సై వారిని వెంబడించారు. పెట్రోలింగ్లో ఉన్న రెండు వాహనాలు వెంటాడటంతో పాల్దా గ్రామం వద్ద తమ వాహనం వదిలేసి చీకట్లో తప్పించుకున్నారు. దీంతో పోలీసులకు మహారాష్ట్రకు చెందిన పాత నేరస్తులుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

---

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇందూరు గడ్డపై కాషాయ జెండా ఎగరేస్తాం..



(నిజామాబాద్, ఇదీ సంగతి)

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇందూరు గడ్డపైన కాషాయ జెండా ఎగరవేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి పేర్కొన్నారు. బుధవారం ఇందూరు బీజేపీ జిల్లా కార్యాలయంలో మహాజన సంపర్క్ అభియాన్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి ప్రతి ఇంటికి చేరుకుని నరేంద్ర మోదీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు మార్చి క్రెడిట్ తీసుకుంటోందని విమర్శించారు. రాబోయే ఎన్నికలకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, ఇందూరు గడ్డ మీద కాషాయం జెండా ఎగురేయాలని పిలుపునిచ్చారు.ఎంపీ అర్వింద్ ధర్మపురి రెండు సార్లు సర్వే నిర్వహించారని, గెలుపు గుర్రాలకే టికెట్ వస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తుంది తప్ప వారికీ చేసింది ఏమి లేదన్నారు ఉప రాష్టపతి అభ్యర్థిగా ఎన్డీఏ నుంచి బీసీ అభ్యర్థిని నిలబడితే కాంగ్రెస్ దిగజర్చి ఓడగొట్టాలని కంకణం కట్టుకుంది ఇంకా బీసీల మీద మీ కపట ప్రేమ ఆపండి ఇప్పటికైనా బీసీ ల మీద రాజకీయం ఆపండి అన్నారు అన్ని వర్గాల అభివృద్ధి బీజేపీ లక్ష్యం అన్నారు. ప్రతి ఒక్కరు మీ గ్రామాల్లో వెంటనే మహాజన్ సంపార్క్ అభియాన్ పూర్తి చేయాలనీ అన్నారు ఈ సందర్బంగా జాతీయ పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. బూత్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యేండల లక్ష్మినారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పాల్గొన్నారు.

## నకిలీ ఆర్‌సి కార్ల విక్రయాలు.. ఆటకట్టించిన కామారెడ్డి పోలీసులు

(కామారెడ్డి క్రైం, ఇదీ సంగతి)

కార్లు చోరీ చెస్తూ నకిలీ ఆర్సీలతో కార్లను అమ్ముతున్న ముఠా గుట్టును కామారెడ్డి పోలీసులు రట్టు చేశారు. బుదవారం కామారెడ్డి పోలీసులు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ రాజేష్ చంద్ర ఈ ముఠా వివరాలను వెల్లడించారు. ఫేస్‌బుక్ అప్లికేషన్ ద్వారా వ్యక్తులు కారుకొన్న తర్వాత "ఆ కారు మాది.. మీరెలా కొనుక్కుంటారు" అంటూ కొందరు వ్యక్తులు కారును ఎత్తుకెళ్లిన కేసు మాచారెడ్డి పోలీస్? స్టేషన్?లో జూలై 1న నమోదైంది. విచారణ ప్రారంభించిన పోలీసులకు పలు విస్తుపోయే విషయాలు తెలిశాయి. కారును సెల్ఫ్ డ్రైవింగ్ కోసమని అద్దెకు తీసుకునే ఏడుగురు సభ్యులతో ఉన్న ముఠా కారుకు ఫేక్ నంబర్ ప్లేట్ ఫేక్ ఆర్సీ తయారు చేస్తారు. అనంతరం ఆన్‌లైన్‌లో ఎంప్టీ చిప్స్ కొనుగోలు చేసి వాటికి ప్రింట్ తయారు చేసుకుని ఫేక్ ఐడీ కార్డులు తయారు చేస్తారు. ఫేక్ ఆర్సీ తయారు చేసి ఫేస్‌బుక్‌లో పెట్టి ఆ కారును అమ్మేస్తారు. అదే కారుకు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన జీపీఎస్ ట్రాకర్?ను అమర్చుతారు. రెండు రోజుల తర్వాత జీపీఎస్ ట్రాకర్? ద్వారా కారు అడ్రస్ తెలుసుకుని ఆ ప్రాంతానికి కొత్త వ్యక్తిని పంపుతారు. ఆ వ్యక్తి కారు కొన్న యజమానిని బెదిరిస్తాడు. ఆ కారు తనదని.. మీరెలా కొంటారు.. పోలీసు కేసు పెడతామంటూ బెదిరించి.. డుబ్లికేట్? కీ ద్వారా కారు తీసుకుని పరారవుతారు. తిరిగి ఎక్కడైతే కారును అద్దెకు తీసుకున్నారో అక్కడ కారును తిరిగి అప్పగిస్తారు. ఇలా కారు పేరుతో వ్యక్తులను మోసం చేస్తున్న ముఠా కోసం పోలీసులు సెర్చ్? ఆపరేషన్? ప్రారంభించారు. అయితే తమను వెతుకుతున్నారనే విషయం తెలుసుకున్న ఏడుగురు ముఠా సభ్యులు శేరి లింగంపల్లి పోలీస్?స్టేషన్? పరిధిలోని ఓ ప్రాంతంలో తలదాచుకున్నారు. పోలీసులు పక్కా సమాచారంతో ముఠాలో ఆరుగురిని అరెస్ట్? చేశారు. వీరిపై జిల్లాలో ఒకే కేసు నమోదు కాగా.. ఇతర జిల్లాల్లో మరిన్ని చోరీలకు పాల్పడ్డారని ఎస్పీ వివరించారు. అరెస్టయిన వారిలో రంగారెడ్డి జిల్లా శేరి లింగంపల్లికి చెందిన



మహమ్మద్ ఇయాజ్, వికారాబాద్ అలంపల్లికి చెందిన మహమ్మద్ జాహిద్ అలీ, సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంకు చెందిన పృథ్వీ జగదీష్, వరంగల్ జిల్లా కొత్తవాడకు చెందిన రాచర్ల శివకృష్ణ, రంగారెడ్డి జిల్లా శేరి లింగంపల్లికి చెందిన కర్ణకోట సాకేత్, సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంనకు చెందిన వేములవాడ వివేక్ ఉన్నారు. అలీ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్టు తెలిపారు. అరెస్టయిన వారి నుంచి ఇన్నోవా, ఎర్టిగా, బెలెనో కార్లు, 15 మొబైల్ ఫోన్, కారు జీపీఎస్ ట్రాకర్?, ల్యాప్?టాప్, 10 మైక్రో సిమ్ కార్డులు, ఎంప్టీ చిప్ కార్డ్స్, ఫోర్జరీ చేసిన ఆర్సీలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. సిమ్ కార్డులకు కూడా రిజిస్ట్రేషన్ లేవని, ఈ సిమ్ కార్డులు ఎక్కడినుంచి వచ్చాయి.. ఎవరు ఇస్తున్నారనే సమాచారాన్ని శోధిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. వీరికి తెర వెనుక సహకరిస్తున్నదెవరు..? వీరి ముఠాలో ఇంకెవరైనా ఉన్నారా అనే దానిపై వివరాలు సేకరించేందుకు నిందితులను కస్టడీకి తీసుకుని విచారణ చేస్తామన్నారు. అరెస్టయిన వారిపై గతంలో శంకర్ పల్లి, మంచాల, అంబార్ పేట, రామచంద్రాపురం, చందానగర్, మియాపూర్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్లలో 8 కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. ముఠా అరెస్టులో చురుగ్గా పనిచేసిన రూరల్ సీఐ రామన్, మాచారెడ్డి ఎస్సై అనిల్, కానిస్టేబుళ్లు సుభాష్ రెడ్డి, శ్రీకాంత్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో కామారెడ్డి సబ్‌డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, సీఐ రామన్, ఎస్సై అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రక్తవీర్ పురస్కారాన్ని అందుకున్న గంప ప్రసాద్



(కామారెడ్డి, ఇదీ సంగతి)

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని అశోక హెూటల్ లో నిర్వహించిన జాతీయ రక్తవీర్ పురస్కారాల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు,ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ వ్యక్తిగతంగా 26 సార్లు రక్తదానం,తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను జాతీయ రక్తవీర్ పురస్కారాన్ని లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్త,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త లు అందజేయడం జరిగింది.ఈ అవార్డు రావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.